## ఈ వారం శృంగార కథ

బద్ధకంగా కళ్ళు విప్పింది అంజన. ఎదురుగా గోడమీద గడియారం అరువ్నర అయ్యిందని చెప్తోంది. అప్పుడే మెళుకువ వచ్చిందేమిటి? అనుకుంది. కళ్ళు మూసుకుంది మళ్ళీ.

అప్పుడే ఏదో జ్ఞాపకం వచ్చి ఆమె అధరాలమీద చిరునవ్వు మెరిసింది. నిద్ర ఎగిరిపోయింది.

ఒకప్పుడు... ఎంతసేపు ప్రశాంతంగా నిద్రపోదామా అని వుండేది. ఇప్పుడు? నిద్రపోతూ ఎంత సమయం 'మిస్' చేస్తున్నాను అనుకుంటోంది. నిద్రే రాకుండా వుంటే... ఆ సమయమంతా శంతన్ ఆలోచనలతోనే జీవించవచ్చునని భావిస్తోంది.

అంజన మనసు ఆలోచనల్లో కొట్టుకుపోతోంది.

"ఏం చేస్తుంటాడిప్పుడు, శంతన్? నిద్ర లేచివుంటాడా? హాయిగా ఏ దిగులూ లేకుండా స్వప్నావస్థలోనే వుండి వుంటాడా? ఇంకా నిద్రపోతూనే వున్నాడేమో. తనలా అశాంతి జీవనం కాదు అతడిది. ఏ బాధైనా, అపవాదైనా తనేగా భరించాల్సింది. ఇదేమిటి? భరించాల్సి వస్తుందని భయపడుతోందా తను? శంతన్ కోసం ఏమైనా చేయగలనంటున్నదే, తనేమైనా ఫర్వాలేదు అనుకుంటున్నదే... తనలోని ధీరత్వమంతా ఏమయ్యింది?"

చేయి చాపింది. స్విచ్ తగల్లేదు. అటూ, ఇటూ తడిమింది. అందింది నొక్కింది.

టేప్ రికార్డర్ ఆన్ అయ్యింది.

శ్రావ్యంగా మనసుని నృత్యం చేయిస్తూ— సంగీతం.

"ఉదయాన్నే సంగీతం వినటాన్ని మించిన హాయి వుండదు నాకు" అన్న శంతన్ మాటలు జ్ఞప్తికొచ్చి బెడ్‌మీద దొర్లింది.

శంతన్ మాట్లాడుతుంటే ఎంతసేపైనా వినాలనిపిస్తుంది. ఒక్క అనవసరపు మాట లేకుండా లలితంగా, తియ్యగా చెబుతాడు కబుర్లు.

ఒక్కసారిగా మంచం మీదనుండి లేచి, కిందికి దిగింది ఆ వూపుకి. ఆ తాకిడికి ఫ్రీగావున్న నైటీ లోపలి ఎత్తు కండరాలు స్ప్రింగు బంతుల్లా ఆడాయి. అంతదాకా ఆమె గాఢ పరిష్వంగంలో మైమరచిన మంచం వియోగబాధతో మూలిగింది.

ఒక్కసారిగా మంచం మీద నుండి లేచి కిందికి దిగింది. ఆ వూపుకి, ఆ తాకిడికీ ఫ్రీగా వున్న నైటీ లోపలి ఎత్తు కండరాలు స్ప్రింగు బంతుల్లా ఆడాయి. ఆమె గాఢ పరిష్వంగంలో మైమరచిన మంచం వియోగ బాధతో మూలిగింది.

దాని బాధని ఖాతరు చేయని అంజన నిర్దయంగా బాత్‌రూమ్‌లోకి పోతూ, టేప్ రికార్డర్ ఆఫ్ చేసింది.

ముఖం కడిగిందామె. చల్లని నీళ్ళు ఆమె ముఖాన్ని కావలించుకొని వెచ్చబడ్డాయి.

ఏడున్నర.... మరో అరగంట...

బస్సుదిగి పది నిమిషాలు నడిచింది. తన గమ్యం చేరువవుతున్న కొద్దీ ఆమెలో ఉత్సాహమూ, ఆనందమూ ఎక్కువవుతూ వచ్చాయి.

గేటు తీసుకుని వెళ్ళి, తలుపు తట్టింది. ఆమె వేళ్ళ సుకుమారత్వాన్ని, మెత్తదనాన్నీ ఏమాత్రమూ ఖాతరు చేయని ఆ తలుపులు అసలు చలించలేదు. సిగ్గుపడి కాస్త గట్టిగా తట్టింది... తట్టింది. అప్పటికి ఆవింది ఆ తలుపులకి.

లోపల అలికిడి చెవిన పడగానే అంజన ఊపిరిలో వేగం పెరిగింది. దాంతో పాటే గుండె చప్పుడూ! ఎందుకీ కలవరం తనలో...? తను గొప్పగా ప్రేమించే వ్యక్తి తన సర్వస్వాన్ని అర్పించిన వ్యక్తి చేరువవుతున్నందు చేతనా...!

తెరుచుకున్నాయి తలుపులు.




"అంజనా!" సంభ్రమంతో పలికింది, శంతన్ కంఠం.

కొద్దిసేపు కళ్ళే మాట్లాడుకున్నాయి.

"చిత్రంగా వుందే ఇంత ఉదయాన్నే దర్శన భాగ్యం కల్పించడం. కలలోని దేవకన్య తనే స్వయంగా వచ్చి తలుపు తట్టి... నన్ను కరుణించడం..."

"చాల్లే మాటలు. ఆ పొగడ్తలకి నేనేం పొంగిపోను. ఏమిటీ అవతారం? ఇప్పుడేనా లేచింది. పక్కమీదనుండి?"

"అవును. నువ్వొస్తావనే కాబోలు, నా సిక్స్త్ సెన్స్ నన్ను మేల్కొల్పింది" అంటూనే ఆమెని లోపలికి లాగాడు. ఎవరో చూస్తారన్న భయం ఏ కోశానా వుందని అతడిలోని ఆ యాక్టివ్‌నెస్సే... ఉధృతమే... అంజనకు ప్రాణం నిలవనీదు.



అతడి పట్టునుంచి నైస్‌గా తప్పించుకొని తలుపులుమూసి, గడియపెట్టింది. ఆమెవెనక్కి తిరక్కముందే నడుంచుట్టూ చేతులు పోనిచ్చి ఆమె మెడమీద సుతారంగా ముద్దు పెట్టుకున్నాడు శంతన్. రక్తమూ, నరాలూ జివ్వుమంటుంటే, ఆ స్పర్శకోసమే తన బ్రతుకన్నట్లు మత్తుగా కళ్ళు అరమోడ్చింది అంజన.

తర్వాత ఆమె భుజంమీద చేయివేసి నడిపిస్తూ "ఏదైనా విశేషముందా, ఇంత పొద్దున్నే మా మీద దయ కలగడానికి" అన్నాడు.

"దయే! నిన్ను లాలిద్దామని" అంది చిలిపిగా.

ఉత్సాహపడ్తూ "నిజంగానా" అన్నాడు.

"నిద్రలేవడం ఓ జన్మలాంటిది అన్నావుగా ఓసారి. ఈ పాపాయి ఎట్లా వుంటాడో చూద్దామనీ, ఏడిస్తే లాలిద్దామనీ వచ్చాను" అంది.

"ఏముంది ఎప్పటికీ బుల్లి పాపాయినే నేను. కానీ ఏడవడం చేతకాదే నాకు. ఎట్లా లాలిస్తావయితే" మురిపెంగా, గారాము పోతూ అన్నాడు.

ఆమె మంచంమీద కూర్చుని, అతడు పడుకుంటే తలని ఒళ్ళో పెట్టుకుంది. ఎందుకనో నిమిషంపాటు అతడు కళ్ళు మూసుకున్నాడు. అప్పుడే పక్కమీంచి లేచిన అతడి ముఖంలోని సహజత్వం, అమాయకత్వం ఆమెని చలింపచేశాయి. ఆ భావాన్ని అణచడం చేతకాక అతడ కళ్ళమీద ముద్దు పెట్టుకుంది.

అతడు కళ్ళు తెరచి, హాయిగా నవ్వాడు.

"ఎంత హాయిగా ఉందో తెలుసా నీ ఒళ్ళో పడుకుంటే. మానస ఒడిలోని సౌఖ్యం జ్ఞాపకమొస్తోంది" అన్నాడు. ఏమాత్రమూ ఆలోచన లేకుండా.

శంతన్ నోటివెంట మానస ప్రస్తావన రావడంతోనే అంజన హృదయం కలుక్కుమంది. జెలసీతో ఆమె ఒళ్ళు కంపించిపోయింది. అప్పుడే ఆమె కళ్ళలోకి చూసిన శంతన్ స్టన్నయ్యాడు. ఆ కళ్ళ ఎరుపు అతడికి తను చేసిన తప్పేమిటో తెలియపర్చింది.

మనసులో ఎట్లాంటి భావమూ కలిగినా తనకు ప్రియమైన వ్యక్తులకు చెప్పుకునే నిజాయితీ అతడిది. అదే అతడి బలహీనత్వంగా అప్పుడప్పుడూ బయటపడుతుంది.

"మీ ఆడవాళ్ళకి ఎంత జెలసీ?" అంటూ ముకుళించుకుపోయిన ఆమె ముఖాన్ని వేళ్ళతో సవరదీస్తూ ఆమె భుజంమీద కింద ముద్దుపెట్టుకున్నాడు.

అప్పటికీ ఆమె మౌనంగానే వుంది. ఎంత అవమానం తనకి? అతడు వివాహితుడని తెలిసినా తన హృదయంతోపాటు ఒంటినీ మనస్ఫూర్తిగా అర్పించిందే. అయినా కూడా తన సమక్షంలో అతడు మానసని తలచుకోకుండా వుండేట్లు చేయలేకపోతోందెందుకని?...

హృదయంలోని బాధంతా, వేదనంతా కళ్ళ ద్వారా బయటపడింది.

చూసి శంతన్ నిశ్చేష్టుడయ్యాడు, కదిలిపోయాడు.

"స్త్రీలను మరీ ఇంత సున్నితంగా ఎందుకు మలిచాడో ఆ సృష్టికర్త?" అని ఆమె కళ్ళని తుడుస్తూ "ఏమిటిది పిచ్చి" అన్నాడు.

"నా ఎదుట కూడా నీకామె జ్ఞాపకం రావడం ... అవునులే... నీ మనసులో నాకంటూ స్థానముంటే కదా" అందామె, కంఠం వొణుకుతుంటే.

## బుద్ధియజ్ఞమూర్తి

మాటలే కరువయిపోయాయతడికి. తన హృదయంలో మానసకి తప్ప మరో స్త్రీకి చోటు వుండకూడదని అతడు అంజన పరిచయం కాకముందు గిరి గీసుకుని వున్నాడు. విచిత్రంగా అంజనా అతడి హృదయంలో ప్రవేశించింది. చాలా సార్లనుకున్నాడు. తన హృదయంలో స్థానం ఎవరిది— మానసదా... అంజనదా...? ఒకే ఒరలో రెండు కత్తులు... లేదు... తన హృదయంలోనే రెండు అరలు. ఒకటి మానసకి సొంతమయితే, మరోటి అంజనది. అంతే!

అతడిలోని ఘర్షణని అంచనా వేయటానికి ప్రయత్నిస్తూ, అతడి మొహంలో కనిపించే భావాల కోసం చూస్తోంది అంజన.

తొలి చూలని మానసని తల్లిదండ్రులు పుట్టింటికి తీసుకుపోయారు. కొద్దిరోజులు ఎట్లాగో నెట్టుకొచ్చాడు శంతన్. తర్వాత ఒంటరితనం అతడికిదుర్భరమయ్యింది. మానస లేకుండా క్షణం కూడా బతకడం తనకు చేతకాదనుకుంటున్న సమయంలోనే అంజన డాన్స్ ప్రోగ్రాం చూడ్డం తటస్థించింది. ఆమెనృత్యంలోని సహజత్వం, సజీవత్వం ఉట్టిపడే ఆమె అభినయం అతణ్ణి ఉత్తేజితుణ్ణి చేసింది. ఆమెకి తన అభినందనలు తెలప కుండా వుంటం అతడికి సాధ్యం కాకుండా పోయింది.

అంజనకి ఇటువంటి అభినందనలు కొత్త కాదు. పురుషులూ కొత్తకాదు. ఎంతోమంది పురుషులు ఆమెని ప్రేమిస్తున్నామంటూ ఆమెకి దగ్గరకు రావటానికి ప్రయత్నాలు చేశారు. వాళ్ళలో ఎవరికీ తనని పెళ్ళి చేసుకునే వుద్దేశం లేదని తెలిసి వాళ్ళని దూరంగానే వుంచుతూ వచ్చింది.

ఆమెకి నాట్యమంటే ప్రాణం. దానివల్లనే ఆమె ఈ లోకంలో గుర్తింపు సంపాదించుకుంది. అందువేతనే 'పెళ్ళి' అనే భావాన్ని తన మనసులోంచి తుడిచివేసింది. ఏ భర్తా తన భార్య నలుగురిలో గజ్జెకట్టి ఆడుతుంటే సహించలేడని ఆమె తనకి పరిచయమైన మగవాళ్ళ కారణాన తెలుసుకోగలిగింది.

అయితే కొన్ని భావాలు రీజనింగ్‌కి అందవు. హఠాత్తుగా కదిలి, నిద్రపోనీకుండా చేస్తాయి. శంతన్‌ని చూసినప్పుడు అట్లానే ఫీలయ్యింది అంజన. అతడు తనకి అభినందనలు చెప్తున్నప్పుడు, అతడి పెదవి కదలికలు ఆమెని పట్టి ఆపాయి. తన జీవితం గొప్ప మార్పుకి గురి కాబోతున్నదని ఆ క్షణాల్లోనే ఆమెకి తోచింది అది మొదలు. తమిద్దరి మధ్యా ఏర్పడ్డ శారీరక సంబంధం గురించి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఆమెకెప్పుడూ కలగలేదు. విచిత్రమేమంటే నాట్యమే ప్రాణమనుకున్న ఆమె శంతన్ మీది మోహంతో నాట్యాన్ని పయితం విస్మరించే స్థితికి చేరుకుంది. స్త్రీ ప్రేమ ఎంత బలమైనదో ఇంతకంటే నిదర్శనం అనవసరం.

అయితే శంతన్ స్థితి వేరు. మానసని గొప్పగా ప్రేమించాడు. ఓ మంచి మనసున్న భర్త భార్యని ఎట్లా ప్రేమించగలడో అటువంటి ప్రేమ కాదు మానసపట్ల అతడికున్నది. మానస తప్ప తనకి జీవితమే లేదనుకున్నాడు తన రక్తంలోనూ, దేహంలోని ప్రతి అణువులోనూ ఆమే నిండిపోయిందనుకునేటంతగా ప్రేమించాననుకున్నాడు పురుడు కోసమని ఆమె పుట్టింటికి పోగానే—

ది? తాను మంచం మీదనే వున్నాడు, కానీ తల మాత్రం మానస ఒళ్ళో లేదు. మానసే లేదు, మంచంమీద.

ఏమయ్యిందా అని కలవరపడ్తూ మంచం మీదనుంచి లేచాడు. అంతలో కిచెన్‌లో చప్పుడయ్యింది. దిగులుతీరి ఆమైనే వంటింట్లోకి పోయాడు. టీ కాస్తోంది అంజన, స్టవ్‌మీద.

''కోపం పోయినట్లేనా?'' అన్నాడు గట్టిగా కావలించుకుంటూ.

ఆ కావలింపులోని బలాన్ని తట్టుకోలేక ''వదులు'' అంటూ విడిపించుకోటానికి అవస్థపడుతుంటే... రెండు చేతుల్తో ఆమెని పైకెత్తాడు.

## షాక్ అయిన మిథున్



అనితా ఆయూబ్‌కి తనమీద ఎంతో అభిమానం, ఇష్టం వున్నాయన్న విషయం మిథున్ చక్రవర్తికి తెలీదట! ఈ విషయం తెలిసి షాక్ అయ్యాను. ఇక నుంచి ఆమెని కలిసినపుడల్లా జాగ్రత్తగా మసలుకుంటాను. ఈసారి ఆమెని కలిస్తే 'హలో' అనడం కూడా కష్టమే!— ఇంతకు ముందు కిమ్మీ విషయంలో కూడా ఇలాగే జరిగింది. నన్ను కలిసినపుడల్లా తనకాళ్ళు బలహీనమైపోతాయంది కిమ్మి. కాని కిమీని కలిసినపుడల్లా నా కాళ్ళు బలహీనమయ్యేవి. ఇప్పుడు అనితా ఆయూబ్ గొడవ వొచ్చిపడింది అని వాపోతున్నాడు మిథున్ చక్రవర్తి.

ఆమెని అంజన పరిచయం కాస్త రిలీఫ్‌నిచ్చిందతడికి. అంజనతో పరిచయం స్నేహంతోనే ఆగుతుందనుకున్నాడు. అట్లాంటిది, అంజనకన్నా ముందే ఆమె గొప్ప ఆకర్షణకి లొంగిపోయ్యాడు. ఇది కూడా విచిత్రమే— తాను నైతికంగా పతనమయ్యానని అతడూ తలచలేదు. మానసకి ద్రోహం చేస్తున్నాననీ అతడు చింతించలేదు. అంజన కూడా మానసతోపాటే తన హృదయంలో స్థానమేర్పరచుకున్నదని అతడు విశ్వసిస్తున్నాడు.

శంతన్ తెప్పరిల్లుకుని చూసేప్పటికి, ఏముం

గాఢమైన అనురాగాన్ని, దాన్ని మించిన వాంఛనూ నింపుకున్న అతడి కళ్ళు తన కళ్ళని పరీక్షిస్తుంటే తల అవతలకి తిప్పుకుంది అంజన.

ఆమెలోని ఈర్ష్య ఇంకా చావలేదని బాధపడి... ఆమెపట్ల జాలి అధికమై చెంపని ముద్దుపెట్టుకున్నాడు. నడుము పక్కగా పొట్టమీద అతడి పెదాలు తాకగానే రక్తం ఒక్కమారుగా కేకపెట్టినా అణచిపెట్టింది, బలవంతంగా.

అప్పటికీ ఆమె దయ తలచకపోవటంతో ఆమెని దించి... ఏమాత్రమూ ఆమె మైండ్‌కి

అందని విధంగా ఆమె రెండు చేతుల్తో తన చెంపలు వాయించుకున్నాడు. ముందు శిల మాదిరి మల్లే చలన రహితయై... ఒళ్ళు ఒణుకుతుంటే ... బలవంతాన తన చేతులు స్వాధీనంలోకి తెచ్చుకుంది.

"ఏం పనిది?" బలహీనంగా అంటూ చప్పున అతడి కంఠాన్ని కావలించుకుంది.

"నీకు కోపం తెప్పించినందుకు శిక్ష" అన్నాడతను.

"ఏం శిక్షా? నా అరచేతులు మంటలు పుడుతుంటే" అంది నవ్వుతూ.

"ఆ... నిజంగానా" అని ఆమె అరచేతులు పరీక్షించాడు. తన చెంపల గట్టిదనాన్ని తట్టుకోలేక ఎర్రబడ్డ ఆమె అరచేతులమీద ముద్దులు పెట్టుకున్నాడు ఉధృతంగా.

"వీటి మీదనా నీ ప్రతాపం?" అని అంజన ఉడికిస్తుంటే మాటల్లో కాకుండా చేతల్లో చూపించడానికి ఉద్యుక్తుడయినాడు శంతన్, ఆ వంటింట్లోనే.

తనని ఏమాత్రమూ పట్టించుకోకుండా ఒకరిలో మరొకరు ఐక్యం అవుతోన్న ఆ జంటమీద జెలసీ పుట్టి స్టవ్‌మీద గిన్నెలో వున్న 'టీ' అదృశ్యమైంది. ●

## కాలాన్ని శాసించే జపనీయులు

కాలం చాలా విలువైనది. జరిగిపోయిన ఏ ఒక నిముషాన్ని తిరిగి తెచ్చుకోలేము. కాలానికి మన ఆయుష్షుకి ముడిపడి వుండటంతో కొంతకాలం వృధా అయ్యిందంటే, మన జీవన కాలం కూడా వృధా అయినట్లే. మనం ఉపయోగించుకోవాల్సిన సమయం తరిగి పోతున్నట్లే! కాలం విషయంలో జపనీయులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారట. మన వాళ్ళు రైళ్ళలోను, బస్సులలోను ప్రయాణిస్తున్నప్పుడు, ఆడవారయితే చీరలు, నగల గురించో, మగవారయితే రాజకీయాల గురించో వృధా చర్చలు జరుపుతూ కాలాన్ని గడిపేస్తారు. కాని జపాన్ వారు గ్రూపులుగా ఏర్పడి, తమ ఉద్యోగానికి వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు రకరకాల విజ్ఞానదాయకమైన విషయాలను, విదేశీయ భాషలను నేర్చేదాకా ఒక మాష్టారిని ఏర్పాటు చేసుకొని ఆ కాలాన్ని సద్వినియోగ పరచుకొంటారు. అలా ప్రతి నిముషం ఒక క్రొత్త విషయాన్ని తెలుసుకోవాలను కొంటారు కనుకనే, ప్రతి నిముషం ఒక వింత వస్తువును ప్రపంచానికి అందించ గలుగుతున్నారు వారు.

—శర్మాజీ



## అనితా నెం..1 అవుతుందట!

ప్రతీ చిత్రంలోను ఓ కొత్త అమ్మాయిని పరిచయంచేసే దేవానంద్ తన 'ప్యార్ కా తరానా'లో అనితా అయూబ్ అనే పాకిస్తానీ అమ్మాయిని పరిచయం చేస్తున్న విషయం తెలిసిందేకదూ! అనితా వల్ల తన సినిమా సూపర్‌హిట్ అవుతుందని, ఆ తర్వాత అనితా అయూబ్ నెంబర్ వన్ హీరోయిన్ అవుతుందని అందరికీ చెబుతున్నాడు దేవానంద్.

వచ్చేవారమే!
వారం వారం హాస్యం హాస్యం